గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును
హైద్రాబాదు దక్కన్

103316

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ | శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ ర ఆషాఢశు॥ ౩ బుధవారము **6-7-32** | సంచిక ౧౫

సంస్థానముల ప్రజలు

వడ్లమూడి సత్యనారాయణగారు

(గత సంచిక తరువాయి)

ఎవరైనా నౌకరీవాళ్ళు లక్షార్చి బోధింపదాడగిన శేరనగును. కూడదనుటకాని యాజ్ఞలేనిది సంస్థానములు దాటిపోగూడదను చట్టము తొలగించబడినను యాచరణయందు పెట్టబడలేదు. కోటా సంస్థానమందు రయితులు, కూలీలు, గొల్లలు మొదలగు జాతులవారు యజమానుల యిష్టములేనిదే మరియొక రాజ్యమున కేగరాదు. వారు రాజ్యమును వదలి పోదలచిన జిల్లా అధికారుల యాజ్ఞ పొందవలెను. లేనిచో వారు తిరిగి జిల్లా అధికారుల కొప్పగింప బడుదురు. కాకిన జాతులవారి కెవరి నుద్యోగము లియ్యబడవు. ఆదివరకే సంస్థానోద్యోగములలో నున్న కానిజాతులవారిని తొలగించ వలసినదిగా కోటా సంస్థానము సెప్టెంబరు ౨౧వ, ౧౯౨౦ సంవత్సరము సంచాజ్ఞ జారీచేసెను. జాతి సమితి ప్రతినిధియు, పార్లమెంటు సంధి పత్రముపై సంతకము చేసినవాడును, బ్రిటిషు ప్రభుత్వముచే మహా ప్రతిభావంతుడుగా పరిగణింపబడిన బికనీర్ మహారాజుగారి రాజ్యమున గర్భోత్పత్తి గాని ... గాని కలసి ౧౦౭౪ మంది బానిస లున్నట్లు ౧౯౨౧ వ సంవత్సరపు జనాభా లెక్కలు తెలుపుచున్నవి. అశ్వాగారమందు ౧౯౦౮ బానిసలు గలరు. ఈ లెక్కలు ౧౯౨౧ వ సంవత్సరమునాటివైనను నేటివరకు యేమియు మార్పులేదు. ఇందరు బానిసలు గల యీ సంస్థానాధీశుని భారత కార్యదర్శి యీ విధముగా కీర్తించెను.

"జీవిత పథము లన్నిటియందును సమాన ప్రతిభావంతుడని చెప్పదగినవాడు. అతని రాజ్యము సమరసోన్నా చిహ్నాభరితమై యొప్పుచున్నది"

ఈ బానిసకులము వారే గాక యే సంస్థానప్రజయైనను మహారాజు మొదలుకొని పోలీసు కానిస్టేబిలు వరకు గల యధికారుల కవసరమైనప్పుడు వెట్టిచాకిరి చేయ నిర్బంధింప బడుదురు. ఈ వెట్టి చాకిరి లేక నిర్బంధ సేవ యింకనూ చాల సంస్థానములందమలునందున్నది. మహారాజా వేటకేగునప్పుడు కంటకయుతమగు ఘోరారణ్యములలో, గ్రీష్మాతప తప్తమగు ధూళియందు, శిలాఖండములగు పర్వత శిఖరములపై పరవకోల నిర్బంధింప బడుదురు. స్త్రీలకు సైతము, బాలింతలు కానిందు, వృద్ధులు కానిందు, పుణ్యస్త్రీ కానిందు, విధవలు కానిందు, యీ నిర్బంధసేవ నుండి విముక్తి లేదు. వారు సరిగా పనిచేయనట్లు తలచిన కొరడాలతో గాని, చెప్పులతో గాని మోదబడుదురు. శక్తివిహీనతచే పనిజేయజాలకున్న అరువదేండ్ల వృద్ధస్త్రీ బహిరంగ వీధులలో లాటీలతో మోదబడుట తా నెరుగుదునని చట్టరు గారు వ్రాయుచున్నారు. ఎవ్వరైనను వెట్టిచాకిరి జేయుటయేగాక తమపశువులను కూడ కొనుగోలు నాశించకుండ సంస్థానోద్యోగు లెప్పుడడిగిన నప్పుడివ్వవలెను. ఇంతేగాక, మంగలి, చాకలి, కుమ్మరి, దర్జీ, వడ్రంగి, పిమ్మవారసేల ఎల్లవృత్తులవారును సంస్థానోద్యోగులకు ప్రతిఫలము లేని పనులుజేసి తీరవలెను. లేనిచో కొరడా దెబ్బలో కారాగృహవాసమో తప్పదు. విముక్తి లేదు. మరొక సంస్థానమునకు పారిపోయి వట్టి యాశ్రయము పొందుదురు. బ్రిటిషు యిండియాలో నైనను పని దొరకుట కష్టము. దొరకినను యిచ్చట జీవితవ్యయమును భరించుట దుస్సాధ్యము. ఈ బానిసత్వము పెంపొందింప బ్రిటిషు ఏజెంటుల వాక్యము లెటుల తోడ్పడుచున్నవో జూతము. ౧౯౨౮ సం॥ లో కోటా సంస్థానము వారు రాజ్యప్రతినిధి యేజంటుకు వినతి పత్రికమర్పించుచు తమరాజ్యమందు నిర్బంధసేవ తొలగింపబడినదని చెప్పిరి. అప్పుడాతడిట్లనెను. "నిర్బంధ సేవ ప్రజలను బానిస స్థితికి గొనితెచ్చు సంస్థకాదు. పైగా సంస్థానాధీశునకును ప్రజలకును మధ్య నుచితమైన పరస్పర సంబంధమున్నట్లు తెలుపును. ప్రేమ పురస్సరమై యుపకారయత్నముగాను మనఃపూర్వకముగా నొనర్పబడు నా సేవ దయతో, నాదరముతో పరిగ్రహింపబడుచున్నది. .... అది సంస్థానములందు ...

సంస్థానము లందలి భూమిహక్కులు పలువిధములుగా నుండును. అందు సామాన్య రైతుల హక్కులలో ముఖ్యమైనవి రెండు తెలుపుదుము. శిస్తు నిర్ణయము శాశ్వతముగా కాకపోయినను భూమిపై శాశ్వతమైన హక్కు గలిగి యుండుట యొకటి. రెండవది కౌలు భూమిహక్కు సంస్థానాధీశుల యిచ్ఛాధీనములు. కధియవాడు రాష్ట్రములందు పెద్దమొత్తముగల సొమ్ము నొకేసారి తీసికొని యిచ్ఛాధీనములైన భూములపై శాశ్వతమైన హక్కు నిత్తురు. అప్పుడు రైతు భూమి సేవచే యనుభావమున దానిని బలపరచి సారవంతము జేయును. ఆయవసములగు నాభూముల గూర్చి సంస్థానాధీశుడు తిరిగి నాటి నేదో నొకమిషపై నిచ్ఛానుసారము లోనరించును. లేదా లాగికొని మరొకనికి విక్రయించును. ఈ యన్యాయ రీతిని రేసింగు ప్రభుత్వముకూడ గమనించెను. కాని యెట్టిమార్పును కలుగలేదు.

సాధారణముగా వ్యవసాయకుని యాదాయము నందిగాక, పంటనుండి నూటికి ౬౦ వంతుల వరకు పన్నులరూపమున సంస్థానాధీశులకు పోవును. నవానగర సంస్థానపు కృషీవలులపై విధింపబడిన యీ దిగువ పన్నులు గాంచిన వారెట్టి స్థితియందున్నది తెలియగలదు.

౧. భూమిపన్ను, ౨. ఆస్తి హక్కుపన్ను, ౩. [illegible] అవుపన్ను, ౪. కాటక భీమాపన్ను, ౫. పాడిపశువులపైని పన్ను, ౬. దూడపన్ను, ౭. పశువిక్రయపన్ను, ౮. నేతి విక్రయమునకు పన్ను, ౯. పశుగ్రాసముపైన పన్ను, ౧౦. ధాన్యాగుల విక్రయమునకు పన్ను, ౧౧. చిల్లర వర్తకమునకు పన్ను, ౧౨. శాలికా వివాహములకు పన్ను, ౧౩. పరువుపై పెద్దలకు పన్ను, ౧౪. ఖానర్ వివాహములకు పన్ను, ౧౫. ఫలవృక్షములకు పన్ను, ౧౬. బెల్లమునకు పన్ను, ౧౭. పంచదారకు పన్ను, ౧౮. తమాలాపన్ను, ౧౯. కూరగాయలకు పన్ను.

చావు పుట్టుకలకు కూడ పన్నులున్నవి. భిక్షుకులగు బ్రాహ్మణులు, ఫకీరులు, సన్యాసులకు కూడ పన్నులున్నవి. బ్యాంకర్లు, వర్తకులు, శిల్పులు, కార్మికులు మొదలగు వారిచ్చు పన్నులు వేరే. గవర్నరులు గాని, వైస్రాయిలుగాని తదితర పెద్ద యధికారులుగాని వచ్చినప్పుడు వారి విందులకు, వేటలకు, ఆటలకు, పాటలకు, వెచ్చింపబడు లక్షలకొలది ద్రవ్యము ప్రజల నుండి వసూలు చేయబడును. అనాధలగు స్త్రీలు దరిపోషణకై పిండివిసరుకొను తిరుగలిపై పన్నునిన మీ రాశ్చర్యమొందెదరు. ఉప్పుపై యుండెడు ౬౦ వంతులు పన్నులకై పోవ మిగత దంట పాల్గొను మరువులకును, పత్తిన[illegible]లకు, దున్నలకు, కోయుటకు, నూర్చుటకు, కూలికి, వ్యవసాయోపకరణములకు, ఆలుబిడ్డల తిండికి, [illegible], తదితర సామాన్యావసరములకు, వెచ్చింపవలెను. సాధ్యమా? ఏమి? ఇన్ని ఖర్చులు పోగా నేమైనా మిగులునేమో యని యెప్పటికప్పుడు రివిన్యూ పోలీసు అధికారులు కన్నువేసి యుందురు. పన్నులు ధనధాన్య రూపములలో నేదైనా మైనను వసూలు చేతురు. [illegible] సంభవించిన ధాన్యము [illegible] వచ్చినను, వరదలు వచ్చినను, సంస్థానోద్యోగులు వచ్చునరికి నిప్పటికి తీసికొని పోవుచుందురే [illegible] ప్రజల సన్నిధులు పెట్టి వసూలు చేయుదురు. పరిపాలనావసరములకు గాక, [illegible] గాక సంస్థానాధిపతులు [illegible] భోగములకే యుపయోగించబడును.

అళ్వారు సంస్థానమునందు ౧౯౦౧ లో ౭,౬౭,౭౮౬, ౧౯౧౧ లో ౭,౯౧,౬౮౮, ౧౯౨౧ లో ౭,౦౧,౧౫౪ జనసంఖ్య. ఈ క్షీణించుచున్న జనసంఖ్యపై విధింపబడిన పన్నుల వృద్ధి గాంచుడు. ౧౯౦౧ లో ౨౦,౦౦,౦౦ పౌనులు, ౧౯౨౧ లో ౩,౯౬,౦౦౦ పౌనులు, ౧౯౨౭ లో ౮,౦౦,౦౦౦ పౌనులు, ఇందు నూటికి ౧ వంతు ప్రజల విద్యకును, ౧/౩ వ వంతు వైద్యసహాయమునకును వినియోగించబడుచున్నది.

[illegible] నగరమునందు ౧౦,౦౦,౦౦౦ పౌనుల రివిన్యూ నుండి మహారాజు స్వంత ఖర్చులకు ౧౯౨౬, ౨౭ బడ్జెటు ననుసరించి ౭౦౦,౦౦ పౌనులు వినియోగింపబడెను. ఆ సంవత్సరమందే విద్యకు నూటికి ౧౫ వైద్యసహాయమునకు ౧ వంతున సెలవుచేయబడెను. మైసూరుపై జెప్పిన నాలుగైదు సంస్థానములందప్ప యితర సంస్థానములు వారి యభిప్రాయములకే కొలది విలువ కలదు. (కృ॥ ప॥)

గుడివాడలో శిక్షలు

నూతక్కి గోపాల కృష్ణయ్యగారికి 1 1/2 సం॥ శిక్ష

కోమరవోలు గ్రామ వాస్తవ్యులును, గుడివాడ తాలూకా డిక్టేటరును అగు శ్రీయుత నూతక్కి గోపాల కృష్ణయ్యగారిపై గుడివాడ పోలీసువారు వీరు వలంటీర్లను చేర్చియు, తమ యింటిని కాంగ్రెసు శిబిరమునకుగాను ఇచ్చియు, ఆశిబిరములో వలంటీర్ల సమావేశములు జరుపుచును, ప్రభుత్వము వారిచే నిషేధింపబడిన గుడివాడ తాలూకా కాంగ్రెసు సంఘమునకు విధేయుంతమై సదరు సంఘమును నడుపుచున్నారని పోలీసువారు నేరమారోపించి గుడివాడ సబు డివిజనల్ మేజస్ట్రేటుగారగు రావు బహద్దూరు వరదా వెంకట రత్నమయ్య నాయుడుగారి యెదుట నిన్నటి దినము విచారణకు బెట్టిరి. గుడివాడ పోలీసు సర్కిలు యినస్పెక్టరుగారు ప్రాసిక్యూషను పక్షమున విచారింపబడిరి. నిందితుడు తనకు డిఫెన్సుగాని సాక్ష్యముగాని లేదని చెప్పెను. మేజస్ట్రేటుగారు వీరిని క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు సెక్షను 17 (2) క్రిందను 1932 సం॥ 5 వ ఆర్డినెన్సు 4 వ సెక్షను క్రిందను చార్జిచేసి మొదటి సెక్షను క్రింద ఒకసంవత్సరమును, రెండవ సెక్షను క్రింద ఆరు మాసములు కఠినశిక్షయు రెంటిక్రిందను రూ 100 జరిమానాను విధించుచు తీర్పుచెప్పిరి.

కొసరాజు శేషయ్యగారికి 2 సం॥ శిక్ష

పై మేజస్ట్రేటుగారి యెదుటనే గుడివాడపోలీసువారు పెంట్రప్రగడ వలంటీరు శ్రీయుత కొసరాజు శేషయ్యగారిపై ఐ. పి. సి. 117 సె॥ క్రిందను పోలీసు ఆక్టు 44 వ సెక్షను క్రింద "[illegible] వర్ధతి" అను శీర్షికగల [illegible] లను పంచిపెట్టినట్లును పోలీసువారికి ప్రభుత్వాధికార్ల యుత్తర్వుల నిరాకరించవలసినది గానుద్బోధించినట్లును చార్జీలను మోపి విచారణనిమిత్తము హాజరుపెట్టిరి. హెడు కానిస్టేబిల్, గుడివాడ పోలీసుసబు యిన్స్పెక్టరుగారు ప్రాసిక్యూషను పక్షమున విచారింపబడిరి. మేజస్ట్రేటుగారు తీర్పుచెప్పుచు రెండు సంవత్సరముల కఠినశిక్ష ననుభవించునట్లును, నూరు రూపాయిలు జరిమానాను చెల్లించునట్లును చెప్పిరి.

భవిష్యద్రాజ్యాంగ సంస్కరణములు

రాజప్రతినిధి ప్రకటన

కాండుటేబిల్ సభా సమావేశముగాని ఫెడరల్ కమిటీ సమావేశముగాని ఇకమీదట అనవసరములేవు
కొద్దిమార్పులతో ఆర్డినెన్సులు పునరుద్ధరింపబడును

కాంగ్రెసు అణచివేయ వలసినది

ఇండియామంత్రి కామన్సు సభలో రాజప్రతినిధి ప్రకటనను బలపరచుట

వివిధ సంఘములవారు హోరుగారి ప్రకటనను నిరసించుట

రాజకీయ ఖైదీల నందరిని విడుదల చేయవలెను

దొరతనమువారు కఠిన విధానముల రద్దు పరుపవలెను

కాంగ్రెసుతో రాజీపడు టవసరము

హోరుగారు స్వయముగ ఇండియాకరిగి
గాంధీజీ సహకారము పొందుట శ్రేయస్కరము

సైమాయిగారి ప్రకటనము

ఒక్కచట్టమునే ఉపపాదింప దలచుట

బ్రిటిషు దొరతనమువారు పార్లమెంటులో నొక్కచట్టమునే ఉపపాదింప దలచిరి. దానిలోనే రాష్ట్రీయ స్వపరిపాలన మునకును ఫెడరేషనునకును గూడ యేర్పాటు చేయబడును.

ముందుగా రాష్ట్రీయ స్వపరిపాలనమును నెలకొల్పుట

కాని ఫెడరేషను ప్రారంభించుటకు ఆవశ్యకములగు యేర్పాటులన్నియును పూర్తియగువరకును రాష్ట్రీయ స్వపరిపాలనమును గూడ నిలిపియుంచ నవసరములేకుండ వెంటనే రాష్ట్రీయ స్వపరిపాలనమును ప్రారంభించుటకు గూడ చట్టములో నవకాశము కలుగజేయబడును.

ఫెడరేషను వివరములు

యావద్భారత ఫెడరేషను నేర్పరచుటయే బ్రిటిషుదొరతనము వారి ముఖ్యోద్దేశము. గాన ఫెడరేషనులో చేరగోరు ప్రాంతములు ఫెడరేషనులో చేరుటకు సిద్ధముగానుండవలెను.

రాష్ట్రములును, సంస్థానములును, ఫెడరలు గవర్నమెంటును, పార్లమెంటును సమగ్రముగను సామరస్యముతోను తమతమ కర్తవ్యములను నెరవేర్చుటకు ఆర్థికాది సౌకర్యములు పూర్తిగా కలవని నమ్ముటకు తగినవాగ్దానములను చట్టము నుపపాదించు నప్పుడు ముఖ్యముగా చేయవలెను.

రక్షణాలు

రక్షణాలను బడయుటకు కర్తృత్వగల సంఘములకు నెరవేర్చుటకు సాధ్యమైనట్టియును సమగ్రమైనట్టియును రక్షణాలేర్పాటు జరిగినను నమ్మకము కలుగజేయవలెను. ఈ షరతుల నెరవేర్చుటకు శక్తి వంచనలేకుండ పనిచేయవలెననియే బ్రిటిషు దొరతనము వారు ముఖ్యముగా కోరుచున్నారు. గాని వీటి వివరములను పరిశీలించినచో చాల నిరోధములు కనబడుట నిశ్చయము.

భారతీయుల సహకారము

సాధ్యమైనంత త్వరలోను చాల శ్రేష్ఠమునగు యీ నిరోధములను తొలగించుటకును రౌండుటేబిలు సభవారు నిర్ణయించిన రీతిని భారతీయుల సలహాను సహకారమును బడయుటకు అవలంబింప బడదగిన విధానమును గూర్చి బ్రిటిషు దొరతనమువారు మిక్కిలి శ్రద్ధగా నాలోచించుచున్నారు.

మూడవ రౌండుటేబిలు సభయును ఫెడరలు స్ట్రక్చరు సంఘ సభయును జరుపబడవు

ఇపుడు యేర్పడిన పరిస్థితులలో అత్యధిక సంఖ్యాకులగు సభ్యులతోగూడిన రౌండుటేబిలు సభను గాని ఫెడరలు స్ట్రక్చరు సంఘసభను గాని జరుపుటవలన చాల ఆలస్యమగును. ముఖ్యములగు సమస్యలను అతిశీఘ్రముగా పరిష్కరింప వలసి యుండుటచేతను దానివలన చాల ఆలస్యము కలుగునని దొరతనము వారు నిశ్చయించిరి. ఇదివరకు దొరతనము వారివలన విధింపబడిన పద్ధతి వెనుకటి పద్ధతికి కొంత భిన్నముగా నుండినను దీనివలన యిట్టి ముఖ్యసమస్యలను త్వరగా పరిష్కరించుట కవకాశ మేర్పడగలదు. ఇదివరకు జరిగినపనికి మూలాధారమగు భారతీయుల సహకారముగూడ పూర్తిగా లభింపగలదు. అని బ్రిటిషు దొరతనమువారు నిర్ధారణచేసిరి.

అల్పసంఖ్యాకుల సమస్య

ముందుగా వారు నిరోధములను తొలగించెదరు. ఇపుడు ముందుగా అభివృద్ధికి నిరోధకముగా నున్న అల్పసంఖ్యాకుల సమస్యను సంబంధించిన కొన్ని విషయములనుగూర్చి తమ పరిష్కారమును తెలుపుటకు దొరతనమువారు పూనుకొనిరి కాన వారు దానిని ప్రకటించెదరు.

రౌండుటేబిలు ఆలోచన సంఘము

ఈ ప్రకటన వలన అల్పసంఖ్యాకుల సమస్యను సంబంధించిన నిరోధమును తొలగించిన వెంటనే రౌండుటేబిలు ఆలోచన సంఘసభలు మరల ప్రారంభింపబడును. వారు, ఆ ముఖ్య సమస్యలను పరిష్కరింపవలసి యున్నది గాన విరామము లేకుండ వారు పనిచేసెదరు.

సంస్థానముల సమస్య

బ్రిటిషు యిండియాకును సంస్థానములకును గూడ సంబంధించిన సమస్యలనుగూర్చి ఆలోచన సంఘమువారు చర్చించుచుండగా కేవలము సంస్థానములకు మాత్రమే సంబంధించిన కఠిన సమస్యలను కడుశీఘ్రముగా పరిష్కరించుటకు బ్రిటిషు దొరతనమువారు పూనుకొందురు.

చట్టము నుపపాదించుట

కొన్ని ముఖ్యసమస్యలనుగూర్చి మాత్రమే ఇంగ్లండులో భారతీయులతో నాలోచింపవలసి యుండునని వారు నిశ్చయించిరి.

జాయింటు పార్లమెంటు సెలక్టు కమిటీ

భారత రాజ్యాంగ విధానమును సవరించుటను గూర్చి దొరతనమువారు చేసిన సూచనలను గూర్చి ఆలోచించుటకు రెండు పార్లమెంటు సభలవారును కలసి ఒక జాయింటు సెలక్టుకమిటీ నేర్పరచవలెను. భారతీయ ప్రతినిధులతో నాలోచించుటకు ఆ కమిటీకి అవకాశ మియ్యవలెనని దొరతనమువారు పార్లమెంటువారిని కోరెదరు.

లండనులో ఆలోచింపవలసిన సంఘము

దొరతనము వారి ఉద్దేశములు తెలిసినవారికి తోచినయెడల తప్ప లేనిచో వారు లండనుకు రాక పరస్పర సంఘములకు అవకాశము కలిగి సూచనలను ఆలోచించుటకు ఏర్పాటు చేయబడిన విషయముల సంఖ్యను బట్టి వారు వచ్చుట అవశ్యమగునని తలచిరి.

పార్లమెంటులో హోరుగారి ప్రకటనము

27 వ తేదీన పార్లమెంటు సభలో యిండియా పరిస్థితి రాజకీయ సంస్కరణల గూర్చి హోరుగారి ప్రకటన యీ విధముగ నుండెను.

కాంగ్రెసు ఆర్డినెన్సు

జూలై నెల 3 వ తేదీ నాటికి ప్రత్యేకాధికారములను ఆర్డినెన్సులు జరుపుట యొక్క ఆవశ్యకతను వెల్లడించునట్టి ప్రబలము పరిస్థితులు తొలగనియు లేమని నిశ్చయించితిమి. ఆనాటితో ఆర్డినెన్సుల అధికారము అంతరించును గావున వాటిలో చాల అధికారములను నిలుపుకొనుటకు మరి యొక ఆర్డినెన్సు చేయ దలచితిమి.

కాంగ్రెసు యిండియా చట్టము

కొత్తి యింగ్లండు చట్టమును పార్లమెంటులోను ప్రవేశ పెట్టుటకు చాల నిరోధములు గలవు. వానిని విశేషముగను అతిశీఘ్రముగను పరిష్కరించుటలో యీసభ వారు దొరతనమునకు తోడ్పడవలెను. దొరతనమువారిపుడు వెంటనే అవలంబింప దలచిన విధానము నిదియే వివరింప దలచితిని.

సత్యాగ్రహము నడచుటలో ఆర్డినెన్సులు విఫలమగుట

దొరతనమువారు అధికారములను సర్వనియోగము చేయుచున్నారను నింద నిరాధారమని స్పష్టమైనది. ఆర్డినెన్సులు చాల కఠినముగా నున్నమాట నిజమేగాని సర్వశక్తిసంపన్నమగు ప్రభుత్వమును ప్రతిఘటించుటలో సత్యాగ్రహము విజయమును బడయజాలదని లోకమునకు వెల్లడించుటకవి అవసరముగా నేర్పడెను. గాని కాంగ్రెసువారికను సత్యాగ్రహమును విరమింపదలచుకొనలేదు. ఇట్టిపరిస్థితులలో లాతిగలక్కగకు సత్వరిపాలనముతోను పర్యటించున సక్కడలేదా? అంతవలన కాంగ్రెసువారు యితరపక్షములవారిని నిర్బంధింపకుండ దొరతనమువారు యితరపక్షములవారికి రక్షణ నొసగగలుగుటలేదా??? ఈ సంశయమును పరీక్షించుటవలన ఆర్డినెన్సుల నింకను అమలులోనుంచు టవసరమే యగునని దొరతనమువారు నిర్ణయించిరి.

సాంఘిక సమస్య

సాంఘికసమస్యలు పరిష్కరించు వరకును సెంటరులో గాని రాష్ట్రీయములో గాని యేర్పాటు ఐకమత్యాభివృద్ధియును కలుగజాలదు. ఈసమస్యను వివిధ సంఘముల వారు తమలో తామే పరిష్కరించుకొందురని దొరతనమువారు తలచిరిగాని అది నెరవేరలేదు; గతనవంబరు మాసమున మైనారిటీస్ కమిటీలో యీసమస్య మరింతవిషమించినది. దొరతనమువారు యీసమస్యను పరిష్కరించెదమని వాగ్దానము చేసిరి.

సంస్థానాధిపతులతో నాలోచనలు

ఇపుడు సంస్థానాధిపతుల ప్రతినిధులతో దొరతనమువారు యిండియాలో నాలోచనలను జరుపుచున్నారు. దీనివల్ల భారత ఫెడరేషను యేర్పరచుట సాధ్యమగునో త్వరలోనే విదితము కాగలదు.

అన్ని హోరుగారు నుడివినపిమ్మట యిండియాలో రాజప్రతినిధిచేసిన ప్రకటనను పార్లమెంటుసభలో చదివిరి

రౌండు టేబిలు సభను విరమించుట

ఇప్పుడు రౌండుటేబిలు సభవంటి పెద్దసభలను జరుపునెడల యింకను చాల ఆలస్యమగునుగాన సాంఘికసమస్యను దొరతనమువారే పరిష్కరించెదరు సలహాసంఘసభలో తక్కిన సమస్యలు అనుకూలముగా పరిష్కరింపబడునెడల పార్లమెంటరీ జాయింటు సెలక్టుకమిటీ నేర్పాటుచేసెదరు ఈ సంఘమువారు భారతీయ [illegible] అభిప్రాయములను తెలుసుకొందురు చట్టము పార్లమెంటులో నుప పాదింపబడుటకు ముందుగానే యీ ఆలోచనలు జరుగును గాన భారత ప్రతినిధుల కమిటీ అభిప్రాయము లప ప్రాముఖ్యత లభింపగలదు అన్ని హోరుగారు నుడిగిరి

ఇండియామంత్రి ప్రత్యుత్తరము

ప్రభుత్వముయొక్క సూచనలు రౌండుటేబిలు విధానమునకు విరుద్ధములుకావు భారత సహకారమును పొందింపవలెనను నుద్దేశము ప్రభుత్వమునకు లేశేలేదు విరుద్ధాభిప్రాయములుగల భారతాభిప్రాయమును ఏకీకరించి కలవృగాని లేక కాలయాపనమును వారించుటకే యీ సూచనలు గావించబడెను ఇకను సభలు సమావేశములు జరుపుచుండునెడల మరొకవత్సరమో అంతకన్న నెక్కువకాలమో పట్టును. ప్రభుత్వమొక పరిష్కారమును సాధ్యమైనంత త్వరలో చేయదలచియున్నారు కొని కాలయాపన చేయుటలేదని లాన్సుబరీగారు గమనించవలెను. సమాంత దశయందు భారత సహకార మెంతయు నవసరము ఇంతవు విధానము వంమమాత్ర మెట్టివారున్న లేకు మనమిప్ప [illegible] సూచించినట్లు లోకల్లీ వివసమును మాత్రమే నిర్ణయింపవలసి యుండును. షరతులు త్రిప్పికిరములో కొన్నో యని విచారించుటను సైత మెంతయు వ్యవధకలదు. పార్లమెంటునందలి యుభయ సభలకు సముచిత ప్రాతినిధ్య ముండును

జోసెఫ్‌గారు హోరుగారి ప్రకటనమును సమర్థించుట.

మధుర, జూలై 29 —

జ్ఞా జోసెఫ్‌గారు యిటు చెప్పెను —

మాటవ రౌండు టేబిలు సభను విరమించెయుటను గూర్చిన నిర్ణయము చాల [illegible] రౌండు టేబిలు సభలు విఫలము లయినవని మాకిది సంప్రదాయముగానా ఇట్టి నాలో నిర్ణయములు [illegible] [illegible] నేను తలచి [illegible] బ్రిటిషు ప్రభుత్వమువారు కాంగ్రెసుకంటె బలవంతులు గాంధిగారు చెప్పినను [illegible] [illegible] మాత్రమని మా టలెటు కనక రౌండుటేబిలు [illegible] అయ్యెను [illegible] [illegible] జ్ఞానక్రమ [illegible] [illegible] [illegible] కమిటీ [illegible] [illegible] మతము యొక్క [illegible] [illegible] హక్కులతో [illegible] ముఖ్యముగా [illegible] మాత్రము అట్టులేయుండును జాయింటు కమిటీ [illegible] [illegible] ప్రభుత్వము [illegible] [illegible] [illegible] మిచ్చుటకు ప్రభుత్వమువారు [illegible] నే [illegible] మన్నాను.

రాజప్రతినిధికి విజ్ఞప్తి

ప్రస్తుతము అమలులోనున్న కఠిన విధానమును గ్రహింపవలెను

[illegible] ప్రెసిడెన్సీలోని [illegible] ప్రముఖులు యీ విజ్ఞప్తి రాజప్రతినిధికి [illegible]

[illegible] చేసిన ప్రకటనల [illegible] యీ దేశమున రాజకీయముగా [illegible] చుండుటవలనను రాజకీయములు [illegible] కలుగవలెననియును దేశమునకు సహాయము [illegible] కోరువారందరును కలసి (౧) [illegible] వెంటనే [illegible].

(౨) [illegible] స్వపరిపాలనము [illegible] [illegible] కాంగ్రెసువారికి [illegible] గాంధిగారు [illegible] సహకారమును [illegible] ప్రయత్నింపవలెను" అని [illegible] కోరవలసి యున్నది [illegible]

[illegible] గాంధిగారు [illegible] సంభాషింపు గోరినప్పుడు [illegible] విశ్వసించి రాజప్రతినిధి అంగీకరించి యుండవలసినది, అట్టి [illegible] గాంధిగారు [illegible] [illegible] [illegible] [illegible]

యిపుడు దేశమునందంతటను పోలీసువారు ధనికులు, పేదలు, గొప్పవారు, కొద్దివారు స్త్రీలు, పురుషులు, యువకులు ముసలులు, వృద్ధగాత్రులు, బాలురు, విద్యార్థులు, విద్యాకారులను అచట విచక్షణలేకుండ లాటీలనందరిమీదను గూడ ప్రయోగించు చుండుటచేతను, కాంగ్రెసువారు యెట్టి ప్రతీకారమును చేయకుండ ధైర్యముతో నిబాధల ననుభవించు చుండుటవలనను గ్రేటు బ్రిటనులోను యిండియాలో మరల ప్రభుత్వమువారి నైతిక [illegible] పూర్తిగా నశింపు చున్నదనుటలో లేశమైన నతిశయోక్తి లేదు.

"ఈ ఆర్డినెన్సులు న్యాయవిరుద్ధములు" (లా లెసులా) అవి కెనుక రసవిహారిఘోషుగారు నుడివిరి. వీటిని మిక్కిలి అరుదుగాను చాల కొద్దికాలము వరకును మాత్రమే అమలులో పెట్టవలెనను నభిప్రాయముతోనే వీటిని చేయునట్టి అధికారమును బ్రిటను దొరతనమువారు రాజప్రతినిధికి మాత్రమే యొసగిరి శాసన సభలను పిలుచుటకు వీలులేనప్పుడు మాత్రమే అటుల చేయవలెను ఆరు నెలలకంటె హెచ్చుకాలము ఆర్డినెన్సును అమలులో నుంచగూడదు అని విధింపబడెను కావున అటుపిమ్మట వీటిని మరల అమలులో పెట్టుటకు రాజప్రతినిధికిని కార్యనిర్వాహక సంఘమునకును గూడ నధికారము లేదని గొప్పగొప్ప న్యాయశాస్త్రవేత్త లందరును స్పష్టముగా నే తెలిపియున్నారు

కార్మికుల యాశయము
కాంగ్రెసుతో రాజీపడుటవసరము

మార్గన్ జోన్సుగారు నూనుపేనుల కోత ను పాదించుచు, ప్రభుత్వ సూచనలను గురించి యాలోచించుటకు ప్రతిపక్షమునకు వ్యవధి యుండవలయును కావున నిపుడు వివరముగ చర్చింప వీలుపడదు కాని, సర్ శామ్యుయల్ హోరుగారి నిర్వచనమునందీ వ్యవధి కాలమున ప్రభుత్వమును గాంధీజీ పక్షమునకును గల యభిప్రాయభేదమును సమన్వయపరచుటకు వినియోగించదలచు సూచన యగపడునెడల ఇంకను నమ్మకముగ నుండెడిది సర్ శామ్యుయల్ హోరుగారు చెప్పిన విషయములకును మాకందిన విషయములకును చాలభేదము కలదు దానినిబట్టి పరిస్థితి లంతచక్కగ లేవని తెలియుచున్నది ఆర్డినెన్సులు కాంగ్రెసు యుద్యమమును నణచివేయ జేయుచున్నవని వారనుచున్నారు కాని యెట్టి నిర్బంధ నిరోధము వలన [illegible] సైతము కాంగ్రెసుపట్ల [illegible] [illegible] కలుగుచున్నది అను దా [illegible]. ప్రభుత్వము [illegible] [illegible] [illegible] సౌకర్యమొసగి [illegible] కలుగును రాజీ విధానమును కాంగ్రెసు సహకారమునుగూడ పొందవలయుననిరి

[illegible] పరిణామములను [illegible] [illegible] పై [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విషయమును స్పష్టముగ ప్రకటించి [illegible] ప్రవేశ పెట్టవలెనని సర్ రెజినాల్డు క్రాడక్కు గారనె

[illegible] పరిష్కారము [illegible] [illegible] [illegible] [illegible] ప్రయోగాత్మకముగ ప్రజా స్వామికవా [illegible] [illegible] కిది [illegible] కర్నల్ వెడ్జ్‌వుడ్ గారనిరి

ఇండియా పాలనా సంస్కరణము మెల్లగ జరుగవలెను [illegible] [illegible] [illegible] కమిటీయందు [illegible] సర్ ఆల్ ఫ్రెడ్ నాక్సుగారనిరి

[illegible] మిల్లీగారు ఇండియా మంత్రిగారి నభినందించిరి [illegible] కాలము కాని సమావేశములకు కాదని [illegible]

ఆర్డినెన్సులు సమయోచితావశ్యకము లైనవి. ప్రజలను పోలీసులు [illegible] హాజరగు చుండవలెననుట కూడనిపని యని ఎర్నెస్టు బెన్నెటుగారనిరి

ఆర్డినెన్సులు సాధారణము లు [illegible] [illegible] ములు గావింపబడు చున్నందున వానిని సమర్థింపదగునని మేకరు [illegible]

ఎర్ [illegible] బెయిర్ గారు ఇండియా ప్రభుత్వ విధానము నామోదించి. ఇండియాతో బ్రిటిషువ్యాపార మెంతయు ప్రాముఖ్యమైనదనియు. [illegible] ఇండియాకేగి మరలి వచ్చినప్పటినుండి బ్రిటిషువారికిని యూరోపియనులకును భారతాభిమాన మెంతయు నున్నట్లు తెలియుచున్న దనిరి.

[illegible] సంస్కరణములు త్వరలో ప్రవేశపెట్టబడవలెను కాని, గాంధిగారి సహకారమును పొందుటకు ప్రయత్నించవలెననిరి.

[illegible] రక్షణల విషయ [illegible] కావున వాని [illegible] శ్యాండ్ మకాగారనిరి.

పార్లమెంటులో ఇండియా విషయమున సర్ శామ్యుయల్ హోరుగారు నిర్వచించి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గారనిరి. పిమ్మట లాన్సుబరీగారు మాటాడుచు [illegible] ఇండియామంత్రి నిర్వచించిన విషయము [illegible] [illegible] [illegible] కార్మిక ప్రభుత్వ

మువారి విషయమునందుద్దేశించి సమారంభమైనదిర్వించిన విధానమునకు నత్యంత తారతమ్యము కలదు ఆరంభించినప్పుడు సమాంతముపరకు భారతీయుల సలహా సహకారముల నుద్దేశింపబడెను కాని, యిప్పుడు వారివిషయమే తలపెట్టబడకున్నది భారతీయులకు స్వపరిపాలనము మాత్రము కాక స్వయనిర్ణయాంతమునందు సైతము హక్కుగలదను నభిప్రాయముతో కార్మిక ప్రభుత్వమువారు విషయమును మొదలందిరి వారికి బ్రిటిషు సామ్రాజ్యము నందేకీభవించి యుండుటకుగాని వేరుపడుటకుగాని స్వాతంత్ర్య ముండునను నియమము ననుసరించియే కార్మికసభ్యులు పార్లమెంటు నందును జాయింటు కమిటీయందును వ్యవహరింతురు

గాంధి సహకారమును పొందుడు

మనమీ యార్డినెన్సుల వలన తప్ప మరొకటి విధమునను ఇండియాను పాలింపలేమను నెడల మన మాదేశమును పాలించుటకు తగమనక తప్పదు గనుక ఇండియా మంత్రిగారు తుదముట్ట పోరాడవలసియున్న దనుటకన్న సంకేసని యుపాయము ననుసరించదగును ఇండియామంత్రిగారీ సమయమున గాంధీజీ సహకారమును మరలపొంద యత్నించుట శ్రేయస్కరము ఎట్లైనను యీ విషయము నందొక పరిష్కారము తప్పక చేసి తీరవలసియున్నది కావున హోరుగారు స్వయముగ ఇండియాకేగి గాంధీజీ సహకారమును పొందదగుననిరి

చర్చిల్ గారు లోథియన్ ప్రణాళికను నిరసించి. ఇండియామంత్రిగారి నిర్వచనము బర్కెన్ హెడ్ హయామునాటి పరిస్థితులను పోలియున్నందున తమ కామోదకరమనియు భారతాభ్యుదయమున కదియే సదానమనియు తెల్పిరి

పశ్చిమ ఇండియా మితవాద సంఘమువారి సమావేశము.

రౌండుటేబిలు సభ పద్ధతిని వదలగూడదని తీర్మానించుట

బొంబాయి, జూలై [illegible] —

ఈనెల [illegible] తేదీని సర్ చిమనలాలు సెటల్వాడుగారి అధ్యక్షత క్రింద నిచట పశ్చిమభారత జాతీయ మితవాదసంఘమువారి [illegible], జరిగినది

"[illegible] రౌండుటేబిలు పద్ధతి [illegible] [illegible] మార్గము నవలంబించునెడల [illegible] సంతృప్తికరముగా నుండజాలదు [illegible] నిష్పక్షపాతముగ దొరతనము వారితో కలిసి పనిచేయుచున్న మా బోంట్లందరును భావిక ర్తవ్యమును గూర్చి మరల నాలోచింపవలసియుండును" అను [illegible] [illegible] స్టేటుమెంటును సంఘమువారు తయారుచేసి [illegible] ప్రతులను ప్రధాన మంత్రికిని యిండియా మంత్రికిని రాజప్రతినిధికిని తంతివార్తలద్వారా పంపిరి

భారత సంస్థానములు

[illegible] మాసము వలన భారత సంస్థానముల సలహా [illegible] [illegible] [illegible] సంస్థానాధి పతు [illegible] యీ [illegible] [illegible] కావున సమాంత సమయమునకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రాజప్రతినిధితో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎట్లైనను త్వరలో సమాధానమును నెలకొల్పుటకు [illegible] యాలోచించవలెను

కాంగ్రెసుతో సంధిపడుడు

లాన్సుబరీగారు రాజీవిధానము ననుసరించుట మేలు [illegible] [illegible] [illegible] సహకారమును [illegible] సహకారము [illegible] [illegible] సహకార మూనవలెనంపగు వారితో [illegible] [illegible]

కాంగ్రెసువారు ప్రభుత్వమునకు విరుద్ధముగ వర్తించుచున్నంతవరకు వారితో మనకు సంధి కుదురదు వారు శాసనోల్లంఘనో ద్యమమును చాలించి సహకార మూనునట్లు ఎప్పుడైనను స్పష్టముగ చెప్పినయెడల మేము సిద్ధముగ నున్నాము వారు తమ ప్రచారోద్యమము ను చాలించుకొను నంతవరకు వారితో సమాధాన ముండదు అనిరి

మితవాదుల ప్రతిపాదన వీగిపోయెను.

* * * * *

బొంబాయిపత్రికల విమర్శ

బొంబాయి క్రానికల్ పత్రిక "పరాజయము మంగళము [illegible]" అను మకుటముతో తన ప్రధాన వ్యాసమునందు [illegible] [illegible] [illegible]

[illegible] మ్యుయల్ హోరుగారి నిర్వచనము [illegible] [illegible] [illegible] తుంపరలకు తప్పనిసరి లేనట్లున్నది. ఇంగ్లండులో [illegible] [illegible] మరింత హెచ్చును. ప్రభుత్వము [illegible] [illegible] [illegible] చెందవలసి యుండును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సూచనలను అంగీకరింపను, జాతీయ [illegible]

శ్రీ నిజాం ప్రభువుగారు గృహ పరిశ్రమ పాఠశాలను తెఱచుట

ప్రభుత్వోన్నతోద్యోగులు అనేకులు పాల్గొనుట

శనివారం సాయంకాలము ముషీరాబాదులో "గృహ పరిశ్రమ పాఠశాలను" శ్రీశ్రీ నిజాము ప్రభువుగారు తెరచిరి. ౪. ౪౫ గంటలవరకు ఉన్నతోద్యోగులు వచ్చి చేరిరి. శ్రీవారు ౫ గంటలకు వేంచేయుచుండ ఉన్నతోద్యోగులు సగౌరవముగ నిలుచుండిరి. తనుపరి శ్రీవారు ఆసనమున కూర్చొనిరి శ్రీవారి ఆజ్ఞను పొంది శ్రీకాంతన్న గారు నివేదికను చదివిరి.

మః ఘః శ్రీ ప్రభువుగారు సెలవిచ్చిన ఉపన్యాసము

సోదర సోదరీ మణులారా!

గృహపరిశ్రమ పాఠశాల తెరచు సందర్భములో ఇచట మీరున్న సమయమున నేను సంతోషము వెలిబుచ్చుట అనవసరమని తలచెదను.

యీ పాఠశాల యొక్క వ్యవస్థయందు మిస్టరు కాలిన్సు మరియు యితర సనత్ హర్ఫత్ ఉద్యోగస్థులు తమ ఆచారశక్యమునలో ఆలోచించి పనిచేసి నందులకు వారికెంతయు కృతజ్ఞతను దీనికార్య రూపసారాంశమును బట్టి చూచి నా రాష్ట్రమందున్న చోటులందును లాభము పొందగలుగును మరియు నాపమనేను కోట్ల ప్రజలు విస్తారముగా లాభము పొందగలరు.

నేను యీగృహము యొక్క పొగడ్తను రెండు కారణములు చూపెదను ఒకటి చేపనులు, కట్టుపని, జరీ బూటాలు, పట్టుట, మొదలగు వాటి యభివృద్ధియు, మరియు, సరిచేయుటయు జరుగును

రెండవది నా ఆలోచనలో పెద్దకారణమిదికదా, రంగు వేయుట, మొదలగు పనులు, దీనివలెనే చేసిన ప్రసిద్ధికెక్కును

ఇదియునుగాక, పనులలోన్ను, (ఆయిల్, లేకనిక్స్యు వ్యక్తితో నడచు కర్మాగారములు) మరియు, విదేశీ చేపనులకంటె మించి వృద్ధికివచ్చును నాయభ్యాస రీతిగా నా ప్రజలలో ధనవంతులగు వారు గృహపై పనులు చాలాత్వరగా నుండునవి. ఒకవేళ బోధించిన యీపని త్వరలో వృద్ధికివచ్చునను నమ్మకము నాకుగలదు

నా రాష్ట్రవంశంపటను విదేశీ వస్తువుల కొనుట అలవడిపోయినది, అవిబాగుగ లేకున్నను మిక్కిలి ప్రీతితో వాడుచుందురు ఇటులేల జేసెదరో కారణము తెలియదు కాని యిచటి వస్తువుల నేలవాడరో తెలియదు అయినను అవి సరియైన ధరలే అయి యున్నవి నేను స్వయముగా యిచట చేయబడిన వస్తువులనే వాడుచుంటిని నా అన్ని సౌధములలో హైద్రాబాదు లో సిద్ధము చేయబడిన గోలకొండ సబ్బునే వాడుచున్నాను. ఇది అగ్గువగా మృదుత్వమునను గాంచనగును నాపై ప్రజలు యింతేమను జూపుచుండిన వస్తువులను కూడ వాడునటుల నియోచేసెదనని క్రమున్నాను

నా యిష్టమునకు సరిగా చేయు ప్రయత్నములు మంచిగృహ పరిశ్రమ ప్రజలు సిద్ధపరుచుటలో వెనుదీయరాయని నానమ్మకము నాకేలాటి అనుమానమును లేదు. కాని ఎప్పటిలాగ ధనవంతులగు ప్రజలును, చేపనులు తమ గృహములందుపయోగింతురనియే నా విశ్వాసము

నేనింకనేమియు చెప్పజాలను. సదరు నాజం సనత్ హర్ఫత్ వారు చెప్పినరీతిగను, పాఠశాలను తెఱచుటకు నేను మిక్కిలి సంతసించు చున్నాను.

సభకు ముఖ్యముగ వచ్చినవారల నామములు క్రింద పొందుపరుపబడినవి

మహారాజసర్ కిషన్ ప్రసాద్ బహద్దరు నవాబుకర్నల్ షాల్ కస్ట్రెంచ్, నవాబుసర్ హైదర్ నవాజజంగ్ బహద్దరు సర్ అమీనజంగ్ బహద్దరు నః మెహిదియార్జంగ్ బహద్దరు నః జీవన్ యార్జంగ్ బహద్దరు నః అసన్ యార్జంగ్ బహద్దరు, నః సిమద్ యార్జంగ్ బహద్దరు, రాజాబహద్దరు పండిత్ త్రివిక్రమరావు, రాజాబహద్దరు వెంకటరామారెడ్డి ఓ బి ఇ, మహేశ్వరప్రసాదు మెంబర్ అమీర్ సుల్తాన్ మిస్టరు మొహంబ్రీ షెక్జల్ మిస్టరు అమానుల్ జమా మిస్టరు ఖాదరు హుసెన్ మిస్టరు మెహకరి ఖాజాఫజల్ మహమద్ ఖాన్ మౌల్వీమహమ్మదు అహమదు, రాంశివలాల్ మిస్టరు [illegible] నాయక్ గోరక్షాబిషక్ షాహణలాల్ స్థానిక పత్రికా సంపాదకులు [illegible] చాలమంది గృహస్థులు స్త్రీలు, ధనవంతులు [illegible] నుండిరి.

[illegible] గంటలకు ముగింపబడెను,

లాసేను సభ

మక్డొనాల్డుగారి సంభాషణలు

రాంశే మక్డొనాల్డుగారు నేడు ఉదయముననే ముఖ్యమగు రాయబారములను ప్రారంభించిరి ఉదయము ౧౧-౩౦ గంటలకు సొనియర్ గ్రాండీగారు మక్డొనాల్డుగారిని సందర్శించిరి ఆపిదప వాన్ ప్యాపెను న్యూరితుగారు వచ్చిరి.

ఆపిమ్మట అయిదుగురు సభ్యులు సమావేశమైరి సాయంకాలము ౫ గంటలకు ఈ సమావేశము ముగిసెను అను కొన్నటుల జర్మనులు నష్టపరిహార మొత్తమును గూర్చియు అసమ్మతిని తెలుపుచున్నారట లాసేను సభను పూర్తి చేయుటకు అవసరమగుచో మంగళవారము కంటె ఇంకొకరోజు రెండురోజులు ఎక్కువగా ఆగెదమని మక్డొనాల్డుగారనిరి

వ్యవహారము కుదిరినటుల కన్పించుచున్నది కాని ఇంకను చేచిక్కలేదు

వెర్సెయిల్సు ఒడంబడికలో యుద్ధనేరమును గూర్చియు నష్టపరిహారమును గూర్చియు వ్రాయబడిన అనుబంధములను తొలగించవలెనని జర్మనులు పట్టుబట్టుచున్నారు జర్మనుల ఆక్షేపణలకు తీవ్రముగు ఆక్షేపణ బయలుదేర కచ్చుననుచున్నారు, జర్మనులు చేరమాడుటకే ఇట్టి కోర్కెలను గోరుచున్నారని అనుకొనుచున్నారు రక్షణ అనుబంధమును ఋణపత్రములను వ్రాసి ఇచ్చుటకును నష్టపరిహారముల మొత్తమును గూర్చియు జర్మనులు ఆక్షేపణలను గావించుచున్నారు, జర్మనికి మూడు సంవత్సరములు గడువీయబడునట. [illegible] అంతర్జాతీయ బ్యాంకువారు జర్మని పరిహారములను ఇవ్వగలదని నిర్ణయించువరకు గడువీయవలెననుచున్నారు యూరపు పునరుద్ధరణకు జర్మని ౬ ౦౦౦౦౦౦౦౦౦ మార్కులు ఇయ్యవలెనుయు ఆంగ్లో ఫ్రెంచి ప్రభుత్వములవారు ఒడంబడికను చసిరి.

జర్మనుల కోర్కెలు

లాసేను సభ ప్రకారము జర్మని సత్రములను వ్రాసి ఇచ్చువిషయమై అంతర్జాతీయ బ్యాంకువారు ఏకగ్రీవముగ తీర్మానించవలెనని ఋ జర్మను మార్కులకు భంగము లేకుండ సౌకర్యములను కలుగజేయవలెననియు ఋణపత్రములు [illegible] చేయుము జర్మని [illegible] కి భంగము లేకుండ చేయవలెన్నియు యూరపు పునరుద్ధరణ నిధిని [illegible] చేయవలెన్నియు జర్మనులు కోరుచున్నారు

వి. జె. పటేలుగారిని డివెలెరాగారు ఆహ్వానించుట

పటేలుగారు వెంటనే డబ్లినుకు వెళ్లుట

డివెలెరాగారి వద్దనుండి వి జె పటేలుగారికి ఆహ్వానము వచ్చుటచే పటేలుగారు కార్యదర్శి మర్చంటు హోటుసాలాగారు కూడ డబ్లిను వెళ్లిరి వారిద్దరును కూడ నేమియును చెప్పలేదు

పటేలుగారు పరిష్కర్తగ నియమింపబడుదురా?

ఐరిషు-ఇంగ్లాండు సమస్య

డివెలరా ఆహ్వానముగూర్చి సూచనలు

వి జె పటేలుగారు డబ్లినుకు పోవుటను గూర్చి ఇచట భారతీయులలో పలువిధములగు వదంతులు వ్యాపించినవి ఐరిషు సమస్యను పరిష్కరించుటను గూర్చి నియమింపబడు పరిష్కర్తలలో నొకరుగ నియమింపబడుదురని అనుకొనుచున్నారు డివెలరాగారు పటేలుగారికి ముఖ్య స్నేహితులగుటచే వారి పేరు సూచింపవచ్చునని ఊహింపబడుచున్నది

ఇండియా-ఐర్లాండు వర్తక సంధిగూర్చి

వి జె పటేలుగారు డివెలరాగారితో ఇండియా ఐరిషు ఫ్రీస్టేట్ల మధ్య ఏర్పరుపవలసిన వర్తకపు సౌకర్యములగూర్చి చర్చించెదరని తెలియుచున్నది

ఇదివరకు ౧౯౩౨ సంః పటేలుగారు ఐర్లాండునకు వచ్చియుండిరి అప్పుడు శ్రీపటేలు ప్రభువును జూచి వచ్చి, ఐర్లాండు చాల చిన్నదేశమగుటచే రెండు ప్రభుత్వములను భరింపజాలదని నుడివియుండిరి ఆ ప్రకటన ఉత్తరభాగమున తీవ్ర వాదోపవాదములకు కారణమయ్యెను

మహారాష్ట్ర రాజకీయసభ

౧౨౧ అరెస్టులు

మహారాష్ట్ర రాజకీయ సమావేశము బొంబాయి ఉపప్రాంతమగు ఘటుకోపరమునందు జరిగెను. ౧౨౧ మంది అరెస్టుచేయబడిరి ఇందులో ౬ గురు స్త్రీలు ఒక తెనస కధ్యక్షురాలు

కాంగ్రెసువారి క్రొత్తపద్ధతి

సం॥ రాష్ట్రములలో క్రొత్తనిలిచి ప్రచారముచేయుట

సంయుక్త రాష్ట్రముల కాంగ్రెసు సంఘమువారు ప్రాంతీయ ఆర్డినెన్సు ముగిసినరోజున నిన్నను క్రొత్త పద్ధతి ఆరంభించిరి. లక్నో డివిజనునందు పనుచోట్ల చిన్న స్టేషనులలో బాహాటముగ మెయిలు. డెరదూను ఎక్స్‌ప్రెసు, [illegible] మెయిలు, ఫాస్టు ప్యాసింజరు బండ్లు గొలుసులు లాగి నిలుపజేసిరి రయిళ్లు నిలచిపోయిన పిమ్మట ఒకఖద్దరు ధరించిన యువకుడు రైలుముందడుగి జాతీయపతాకము ధరించి కాంగ్రెసు జయధ్వనులు చేయుచుండెను అతని వెనుక వేరొకవాలంటీరు కరపత్రములను ప్రయాణీకు లందరికి పంచుచుండెను. వివిధ ప్రాంతములనుండి వచ్చిన ప్రయాణికులు షహరన్పూరు, మొరదాబాదు, బెరియల్లి, కాన్పూరు, ఆగ్ర, [illegible] పైజబాదు కోశీ, గోరఖపూరు జిల్లాలలోకూడ యిట్లేజరిగెనని తెలియుచున్నది ఇట్లు చేసినవారు చాలమందిని అరెస్టు చేయబడిరి

ఖైదీలరోజు

జులై ౪ —

ఈ దినం భారత ఖైదీలరోజును జరుపుటకై సభ నేర్పాటు చేసిరి సివిలు లైనులనున్న చోటుల సన్నిధిని పోలీసులు కాపలా కాయుచుండిరి ఊరేగింపు [illegible] పెద్దలను నల్గురిని అరెస్టుచేసిరి

[illegible] యింటికి [illegible] లను [illegible] భార్యను మరి ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసినారు

నాగ సముద్రము

సాహసమగు దొంగతనము

వారము దినములక్రింద, గొంతమంది క్రొత్తవారీ యూరికి వచ్చియుండిరి. వారు తమది అనంతపురము తాలూకా [illegible] గ్రామమనియు, ఇండ్లు కాలిపోవుటచే సర్వ వస్తువులను పోగొట్టుకొని తిరిపెమునకై యిచ్చటికి వచ్చియున్నామని చెప్పుచుండిరి ఇది యిట్లుండ [illegible] నాటిరాత్రి యీ యూరికి రణము యిరువారు చల్లపనమునకై బయట పండుకొనియుండిరి. వీరింటిలో నంబిన ముసుపు వారము గోడలలోనే బిడ్డపెండ్లి జరిగియుండినది కాబట్టి యా పెండ్లికూతురు గర, వెండి [illegible] కలయామె క్రొత్తచీర కట్టుకొని క్రొత్తచీరె కప్పుకొని పరుండి యుండినది కాని [illegible] మాంగల్యమును మాత్రము ధరించి మిగిలిన సొమ్ములను ఇంటిలో భద్రపరచి యుండినది కొన్ని సంవత్సరములనుండి యీ యూరి దొంగలభయము లేకుండుటచేతను దొంగలచే యిసుమంతయు దలగపక యుండుటను నిర్భయముగ పండుకొని యుండిరి అర్ధరాత్రమున దొంగలు వచ్చి పై పెండ్లికూతురి నెత్తి కొనిపోయి దూరస్థలమున నగలు మొదలుగు వానిని దొంగిలింపదలచి మున్ముందుగ వద్దనుండి [illegible] యింకొకరిపిల్ల మెడలో యున్న కొన్ని [illegible] గల త్రాటను త్రెంచుకొని తొందర తొందరగ పోయి [illegible] సంగతిని పెండ్లికూతురు గమనించుచు కేకవేసినదట కాని యామె తలిదండ్రులకు వినపడలేదు వెంటనే దొంగలు నోటగుడ్డపెట్టి పొదలలో ఎత్తుకొనిపోయిరి పిదప బాలామె నాటిబయటకి [illegible] మాంగల్య సూత్రము కాళ్లలో గడియారము చెవులలో ౧/౪ తులము బెండుకమ్మలు మాత్రముండుట [illegible] వానిని మాత్రము లాగికొని యామె మెడకు చెప్పకేసి యింటికే పొమ్మని చెప్పినట వారి మాట మీరక యామె భయపడుచు నింటికివచ్చి తలిదండ్రులను మేలుకొల్పినది అంతవరకు నాకు తెలియంగ నిద్రపోవుచుండిరి వారు భయపడుచు లేచి జరిగినది తెలిసికొని యచట నచట వెదకగా దొంగలజాడ గనుపడలేదు ఇంతలోనే యొక [illegible] దొంగలు ప్రవేశించి యాత్రముతో [illegible] [illegible] కంచము వెండిపాత్రలను దొంగిలించినట్లు తెలిసెను [illegible] [illegible] సంతతమును నూటయిచ్చు [illegible] [illegible] కొంట్టి యూ దొంగల [illegible] [illegible] మున్నదని జనులు తలంచుచున్నారు అనాటి [illegible] ఇంటనే [illegible] నున్న పూలతోట [illegible] దొంగతనము చేసినట్లు తెలిసినది.

లాహోరు ఫ్రీప్రెస్ సంపాదకునిపై కేసు

లాకప్‌లో కొట్టిన విషయమై సాక్ష్యము

లాహోరు ఫ్రీప్రెస్ సంపాదకునిపై ప్రభుత్వమువారు ఇండియన్ పీనల్ కోడ్ ౧౨౪ బి. సెక్షన్ ప్రకారము సెక్షను ౫౦౫ క్రింద తెచ్చిన కేసులో ప్రాసిక్యూషను సాక్ష్యము నేడు ముగిసెను. కోర్టు వాస్తవ్యులగు యిద్దరు సాక్ష్యమిచ్చుచు పోలీసు లాకప్పులో శాంతి సైనికులనుంచి లాఠీచార్జి చేసిన విషయమై పూర్వము సాక్ష్యమిచ్చినవారి మాటలను ధ్రువపరచిరి. తాముకూడ లాకప్పులో నుంటిమని వారు చెప్పిరి.

దత్తుగారు ప్రాసిక్యూషన్ తరఫున దాఖలు చేసిన వాఙ్మూలము నమోదు చేసికొని మేజిస్ట్రేటు విచారణను జులై ౯ తారీఖుకు వాయిదావేసెను.

అఖిలభారత కార్మిక సంఘాధ్యక్షుని అరెస్టు

రూకర్‌గారు జెయిలు నియమము నుల్లంఘించుట

అఖిలభారత కార్మిక సంఘాధ్యక్షుడగు యస్. యస్. రూకర్‌గారు నేడు మధ్యాహ్నము అరెస్టు చేయబడి సెంట్రల్ జెయిలుకు తీసికొని పోబడిరి. రూకర్‌గారు ౧౨౪ సెక్షను క్రింద విచారింపబడుచుండి జామీనుపై విడుదల చేయబడిరని పాఠకులకు జ్ఞాపకముండును. సన్న కార్మికసభలో నుపన్యసించి జామీను షరతుల నతిక్రమించినందుకు నేరారోపింపబడుచున్నది.

జయకరుగారు ఇతర నాయకులతో సంప్రతించుట

పండిత కుంజ్రూగారి అధ్యక్షతను పూనాలో నొక సంప్రతింపుసభ జరిగెను

జయకరుగారు బొంబాయి కేగుచు శనివారము నాడు పూనాలో డిసి. డెక్కను సభ్యులు మీటింగును జరిపిరి. ఆసభలో భారత సేవాసంఘ సభ్యులతో (సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీ మెంబర్లతో) కలిసి జయకరుగారు కొంతచర్చ సల్పిరి.

ఆటుపిమ్మట పండిత కుంజ్రూగారి అధ్యక్షతను వేరొక సభ జరుపబడెను. జయకరు-సప్రూలు కలిసి ప్రకటించియుండిన ప్రకటనను గూర్చి ఆసభలో చర్చలు జరిగెను.

పండిత కుంజ్రూగారు నేడు బొంబాయికి వెళ్లుచున్నారు. అచటనుండి అలహాబాదు వెళ్లెదరు.

పూనాజిల్లా కాంగ్రెసుసభ అరెస్టులు

పూనాజిల్లా కాంగ్రెసుసభ పూనాలో రాయి మార్కెటువద్ద సమావేశ మయ్యెను. అందులకై ౨౦ మంది చేరియుండిరి, అందరు అరెస్టు చేయబడిరి. వి. వి. అత్రే గారుగారు. ఆసందర్భము, జోశీకరుగారు ఇంకను యిద్దరు స్త్రీలు అరెస్టు చేయబడినవారిలో నున్నారు.

ఇంకను విడుదల ఆశ

లిబర్టీ విలేఖరి, లండను రహస్యములు దెల్పుట

లిబర్టీ పత్రిక ప్రత్యేక విలేఖరి యిట్లు తంతి నిచ్చుచున్నాడు:—

ప్రభుత్వము వారు యీసారి కాంగ్రెసుతో రాజీపడనొల్లరని సర్ శామ్యూయెల్ హోరుగారు గట్టిగ నుడివినను, ఇచటి రాజకీయ వర్గములందు న్యాయముగ రాజీకై తగిన యత్నములు జరుగవని అనుకొనుచున్నారు. దీని ఫలితముగ మహాత్మ గాంధిగారును, కాంగ్రెసు నాయకులును విడుదల కావచ్చును. ఆర్డినెన్సులు అవసరమయితేనే అమలు జరుపబడునని ఇండియా మంత్రి నుడువుటచే నింకను అవకాశము మిగిల్చిరని భావింపవచ్చును.

బర్మాదోపిడిగాండ్ల ఘోరకృత్యములు

పాలవాని కుటుంబమును హింసించుట

మాండలేలో ఒక గుంపు బర్మా దోపిడిగాండ్రు ఒక పాలవాని గృహమున ఆయుధములతో ప్రవేశించి అతని పొట్టలో కాల్చిరి. అతనిభార్య కేకలిడ ప్రయత్నించగా ఆమెను మెడమీద కత్తితో కొట్టి పడవేసిరి. కొమార్తె పరుగిడ ప్రయత్నించగా ఆ పిల్లను కాళ్లను కాల్చిరి అతని అల్లుని గూడ గాయపరచిరి. వీరి నందరిని ఆసుపత్రికి తీసికొని వెళ్లిరి. దోపిడిగాండ్రు పట్టుబడలేదు.

లాసేనుసభ

హెరియటుగారి సంకుచిత స్వభావము

హెరియటు పక్షము సోషలిస్టుల అసంతృప్తి

లాసేను సభా కార్యక్రమమున హెరియటుగారి సంకుచిత స్వభావము అతని పక్షమునకును సోషలిస్టులకు కూడ అసంతృప్తిని కలుగజేసెనట.

పరిస్థితులు

ఆర్థిక పత్రమును సంపూర్చుటకు హెరియటు గావించిన మిత వ్యయములను ఆయన విధించినపన్నులను ౯౦౦౦౦౦ పౌనులను సోషలిస్టు ర్యాడికలు పక్షమువారు ప్రభుత్వ సహాయుల నిగ్గించుటచే విపరీతాక తీర్పుడెను. హెరియటుగారు విశ్వసనీయల్పము నేవేర్చుకొనలేకపోయిరి. ఇతరమిత్రులవేల పౌనులనుకూడ పార్లమెంటు ఆమోదించునట్లుచేయగలిగెను.

హెరియటుగారి పతనము ఏర్పడ వచ్చునను చున్నారు.

ఈ చిక్కుల వలన హెరియటుగారు లాసేనుకు పోవుటకు ప్రస్తుతము మానకొనిరి.

ప్రచారము

సికింద్రాబాదు నగరు ప్రతి సంవత్సరము అమ్మవారిపండుగ జరుగుచుండును. అప్పుడు వేనవేలుగా మేకలబలి యిత్తురు ఈ జీవహింస మాన్పుటకై మానవ సేవసమితి వారు ప్రచారమును సలుపుచున్నారు ఈ సంవత్సరము గూడ నట్లే ఆదివారము నాడు మెుదలు ప్రచారము సలుపుటకు నిశ్చయించియున్నారు. కావున ఎల్లుండి ఆదివారము (౧౦-౭-౧౯౩౨) దినమున ఉదయము ౭-౩౦ గంటలకు పరోపకారిణి బాలికా పాఠశాల (జనసేవక్ హాల్) సికింద్రాబాదు రా ప్రార్థితులు.

గ్రామ పునర్నిర్మాణము

(శనివారపు సుబ్బారావుగారు)

గ్రామ పునర్నిర్మాణమనగా గ్రామ ఆర్థిక సాంఘికస్థితి చక్కబరచుటయే. అందుకుగాను వ్యాపారరీత్యా సౌకర్యములు కలుగవలెనంటే ౧ గృహపరిశ్రమల ద్వారా సరకుల ఉత్పత్తిని వృద్ధిపరచుట ౨ ఉత్పత్తి అయిన సరకుల విడుదలకు తగిన వ్యాపార సౌకర్యములొనర్చుట ౩ సరకులు చేరుటకు తగిన సదుపాయము నొనర్చుట ౪ చౌకవడ్డీకి అప్పులొసంగుట ౫ రహదారీ సౌకర్యములొనర్చుట జరుగవలయును. సాంఘికరీత్యా సౌకర్యములు కలుగజేయవలెనంటే ౧ విద్యాసౌకర్యములు ౨ ఆరోగ్య విద్యాసౌకర్యములు ౩ విరామమునకు తగిన ప్రదేశముల నేర్పాటు ౪ గృహ ఆర్థికపు విధానములో నవలంబింపవలసిన సదుపాయములు, లెక్కలనుంచుకొను అలవాటు ౫ ఒక వర్ణమునకు మరొకవర్ణమునకు పరస్పర సహాయముండునటుల తగినవిధానముండవలయును.

ప్రజాసామాన్యమంతటిలో విజ్ఞానమును వెదజల్లనిదే ఆర్థిక సాంఘిక పునర్నిర్మాణ మెన్నటికి నెరవేరదు. ప్రజాసామాన్యము యొక్క ఔన్నత్యస్థితి

...నికి తెలవలెననే... వారిలో జాతీయ నైతికభావములను ఉద్బోధించుటకు విద్యాధికులైన యువకులు గ్రామములలో సంచారముచేసి ఉపన్యాసములొసంగియు మాజికులాంతరు ప్రదర్శనములను గాంచియు పాటుబడవలెను. యిందులకు తగినటుల ప్రత్యేకవయోజన విద్యాలయములను గ్రామస్థులకు తీరికగానుండే కాలములో ఏర్పాటుచేయవలెను. యిట్టి వయోజన విద్యాలయములలో బోధించుటకుగాను పాఠపుస్తకములు ప్రధానముగనుండనక్కరలేదు. వారికి నేర్పే అంశములన్నియు వారిపరిసరములనుండే ఉపమానములతో సంభాషణపూర్వకముగా బోధింపవలయును. ౧౮ వత్సరముల వయస్సు లగాయతు ౨౫ వత్సరముల వయస్సు వరకున్న గ్రామయువకులందరిని చేర్చి అధమము 3 నెలలైన వారిని వయోజన విద్యాలయము నందు చేర్చి బోధింపవలయును. యీ విద్యాలయములలో మతసాంఘిక రాజకీయ నైతిక ఉపన్యాసములతో పాటు ప్రత్యేకముగా వ్యవసాయ విద్యనుగురించి ఎక్కువశ్రద్ధ తీసుకొని అందులకు తగిన ఉపన్యాసములున్న వ్యవసాయ పరిశ్రమకు అనుగుణముగానుండే తదితర గృహపరిశ్రమలను గురించియు వాడుకభాషలో మాతృభాషలోనే బోధింపవలయును.

* * *

యీ ఏర్పాటుకు గ్రామ పంచాయితీలవారు ఏ గ్రామమునకు ఆ గ్రామము మొత్తముమీద ప్రతివర్గములోను ఎంతమంది యువకులుందురో అంతమందిని కలసికొని అందు వయోజన విద్యనభ్యసించుటకు వారిలో యిష్టమున్నవారికేర్పాటు తయారుచేసి యిష్టములేనివారిని ఒప్పించి 3 నెలల వరకు వీరికి విద్యను ఒసంగుటకు వయోజనవిద్యావాలిపకమును [illegible] విద్యాధికులను [illegible]ప్పించి వారిచే ఒక్కొక్క శాస్త్రమునందు ఒక్కొక్కవారము ఉపన్యాసముల మూలమున తెలిసికొనవలయును. [illegible] ఉపన్యాసకులకు [illegible] బత్తెములు మ్యాజికులాంతరు ప్రదర్శనములకు [illegible] యిచ్చెదరు. యీ సొమ్మును గ్రామ మొత్తముమీదనే సులభముగా పంచాయితీవారు వసూలుచేసి యీ విద్యాసౌకర్యములను సులభముగా పొందవచ్చును. వరుసను 3 నెలలు హాజరైనయువకవిద్యార్థుల మూడు నెలల అనంతరము సంభాషణపూర్వకముగానే ప్రశ్నలనువేసి సర్టిఫికెట్లునుకూడ యియ్యవచ్చును. యీ ఏర్పాటంతయు తాలూకా జిల్లాబోర్డులవారుగాని లేక గ్రామ పంచాయితీలవారుగాని [illegible] అత్యవసరమైయున్నది. దీనివల్ల ప్రజలలో సహజముగా అంకురించియున్న పౌరసత్వపుహక్కులకు జాతీయ భావములకు కలిమిపుట్టించి మానవ సంఘమునకు సేవజేసినవారగుదురు. విద్య అనునది జన్మహక్కు. అవి విద్యను పరిపాలకులు ప్రతిపౌరునకు ఒసంగుసౌకర్యములు కలిగించవలసిన బాధ్యతయున్నది. ప్రభుత్వము కలిగించేవరకు ఊరకొనక గ్రామపంచాయితీ వారైనా యిట్టిశ్రద్ధను తీసికొనవలసియున్నది.

ఆరోగ్యము వైద్యసహాయవిషయమై గ్రామపంచాయితీలవారు ఏ గ్రామమునకు ఆ గ్రామములో ౧ మరణములసంఖ్య, ౨ పుట్టుకలసంఖ్య ౩ రోగములలో యేయే రోగములవల్ల ఎంతమంది చనిపోవునది, ఎంతమంది బాధపడుచున్నది, ౪ వైద్యసహాయము ఏరీతిగా పొందుచున్నది. ౫ వైద్యులలో శాస్త్రీయజ్ఞానము గలవారెవ్వరు లేక నామకార్థం వైద్యుడని పేరుపెట్టుకొనినవారివల్ల వైద్యముచేయించుకొనేది తెలిసికొని వీటిలో నుండే లోపములకు తగిన ఏర్పాట్లు చేయవలసియున్నది. యీ పరిశీలనవల్ల తయారుచేసిన అంకెలవల్లను తదితర లోపములను బహిరంగముగా గ్రామప్రజలకు వెల్లడించి అందులకుగాను నివారణోపయోగకరమను ఆరోగ్య, వైద్యశాస్త్రజ్ఞులచే మాజికులాంతరు ప్రదర్శనములు ఉపన్యాసములు యిప్పించుటకు శ్రద్ధబూనవలసియున్నది.

రానురాను మనము బీదతనమునకు వచ్చుచున్నటుల యీ దిగువ అంశములవల్ల తెలియగలదు డాక్టరు మాన్ అనుఆయన బొంబాయి రాజధానిలో గ్రామ ఆర్థిక విచారణచేసి తెలిపిన పుస్తకమునందు ౧౭౭౧వ సంవత్సరమున ఆ రాష్ట్రములో 'దామాయిషాను ప్రతివానికి ౪౦ యకరముల భూవసతియుండి అందు వ్యవసాయము చేసియున్నటులను ౧౯౧౫ నకుఆవసతి 2 యకరములవరకు తగ్గిపోయినటులను ౧౦ యకరములు వసతిగలవారు గ్రామజనాభాలో నూటికి ౮౧ మంది గలరనియు ౫ యకరములు వసతిగలవారు నూటికి ౬౦ మంది గలరనియు తెల్పెను.

యీ వసతిగలవారి ఆస్తిని వారి కుటుంబములవారు పంచుకొనగా 729 విభాగములు అయినటులను అందు 438 గురికి వక యకరమునకు తక్కువగా వాటాలువచ్చినటులను 112 గురికి యకరములో నాల్గవవంతే వచ్చినటులను తెలిసెను. చెన్నరాజధానిలో డాక్టరు స్లాటర్‌గారు వ్రాసిన ఆర్థికపు విచారణ గ్రంథమునుబట్టి గ్రామానికి దామాయిషాను 1882 సంవత్సరంలో రు 10 కిస్తీని చెల్లించెవారు 112 గురున్న 1916 సంవత్సరంలో యీ సంఖ్య 336 వరకు పెరిగి పోయినటులను బంగాళా రాజధానిలో తాంప్సన్‌గారు జేసిన విచారణనుబట్టి దామాయిషాను వ్యవసాయవృత్తిగలవానికి సుమారు 2 1/4 యకరము భూవసతిగలదనియు [illegible] యింకా విభాగము లగుచున్నవనియు వ్రాసెను. యీ విభాగములవల్ల వ్యవసాయవృత్తికి భంగము కలుగుచున్నది. యిందువల్లనే దారిద్ర్యము హెచ్చు అగుచున్నది. వ్యవసాయవృత్తిలో సాలీనా 150 రోజులకన్న ఎక్కువ పనిలేదని పంజాబు రాష్ట్రములో పనిచేసిన సివిలు ఉద్యోగి అయిన [illegible] గారు చెప్పినటులను పనిలేని కారణము వల్లనే దారిద్ర్యము హెచ్చు అగుచున్నది యిందుకు తోడు వ్యవసాయదార్లు [illegible] వృత్తికి పెట్టుబడికిగాను [illegible] షావుకార్లవద్ద, వ్యాపారులవద్ద, [illegible] పెట్టుబడికి ప్రోనోట్లు తనభూములు వ్రాసి డబ్బు తెచ్చుకొనుట ఆ డబ్బుకు హెచ్చు వడ్డీ వేయడము వల్లను రైతు నానాటికి క్రుంగి శాశ్వతముగానుండే ఋణమునకు పాలగుచున్నారు. పండిన పంటలైనా రైతు స్వయముగా ధర వచ్చువరకు ఆగకుండా డబ్బుకక్కుర్తికై జట్టీలకచ్చి అమ్మడంవల్ల తక్కువ ధర వచ్చుచున్నది. యీలాభము మధ్య దళారీవర్తకులు పొందడం కలుగుచున్నది. ఇందులకు తోడుగా మన దేశము పంటలను యితర దేశముల పంటలతో పోల్చిన యెంత తక్కువగా నున్నదో తెలియగలదు.

* దీనినిబట్టి మన స్థితి తెలియును యీ దారిద్ర్యమువల్ల మనకు తిండిలేక మనలో చాలమంది తక్కువ వయస్సులోనే చనిపోవుచున్నారు. ఇంగ్లండులో దామాయిషా ఆయుర్దాయము 1901 లగాయతు 1910 వరకు తీయగా 43 వత్సరములున్నది. అదేవత్సరములలో మన దేశములో తేల్చగా 27 సంవత్సరముల ఆయుర్దాయమే మానవునకు వచ్చినది, ఇందులకు గ్రామస్థులు ప్రత్యేక శ్రద్ధను వహించి యీలోపములకు ఏలా తీర్చుకోవలెనో యోచింపవలసియున్నది. అంతవరకు గ్రామ వాసులకు ముక్తిలేదు. యీస్థితిలో నున్న గ్రామస్థులు చెల్లించే శిస్తులను పట్టాదారు కర్తవ్యములకై వెచ్చించుచుండుట ప్రస్తుత ప్రభుత్వవిధానమునకు విరుద్ధమైయున్నది. 1919 సంవత్సరం యొక్క సంస్కరణల విధానమునుబట్టి వ్యవసాయశాఖ, ఆరోగ్య వైద్యశాఖ రాష్ట్రీయ పరిపాలనలో మంత్రుల అధీనము చేసినను గ్రామాభివృద్ధి ఎంతవరకు జరిగినదో గ్రామవాసులే యోచింతురుగాక!

గత జనాభా లెక్కల ప్రకారము (1921) వ్యవసాయ వృత్తివల్ల నూటికి 71 మందిన్ని గ్రామములలో నూటికి 90 మందియు నివసించుచున్నటులను సాలీనా అదాయము వ్యవసాయదార్లలో దామాయిషా మనిషికి రు. 33లు అనియు 1000 కి 50 గురికే చదువు తెలిసినదిగదా యీ స్థితిలో లోకల్ బోర్డు అను మంత్రి లోకలుబోర్డుల సభ్యులు వ్యవసాయశాఖ పరిశ్రమలశాఖ ఆరోగ్యశాఖ విద్యాశాఖ పరిపాలించు మంత్రులు వారి సలహా సంప్రతింపులతో ఏ రాష్ట్రమునకు ఆ రాష్ట్రములో గ్రామపునర్నిర్మాణమునకై ప్రత్యేకముగ శ్రద్ధవహించి గ్రామాభివృద్ధికై గ్రామపంచాయితీని ప్రాధాన్యముచేసి దానిద్వారా ఏమి చేయవలెనను అంశమును గురించి సభనుజరిపి అందును ఒక ప్రణాళికను తయారుచేసి ఆప్రణాళికను అమలులో నుంచుటకు తగిన కృషిని సలుపవలసి యున్నది.

గ్రామ పునర్నిర్మాణపు సేవజేయుటకై యింతవరకు రాజమహేంద్రవరమున రామదాసు కో ఆపరేటివు ట్రయినింగు స్కూలులో జూలై 5 వ తేదీ లగాయతు డిశంబరు [illegible] వరకు 1 అర్థికశాస్త్రము 2 ప్రభుత్వధనము 3 ప్రభుత్వ విధానము 4 కో ఆపరేషను 5 విభిన్నశాఖలవారు కుటుంబములవారి ఉండే లెక్కల విధానము 6 లోకల్ బోర్డుల ఆక్టు 7 ఇకనామిక్సు 8 అంగ్లభాష మున్నగు వాటిని గురించి నొక ప్రణాళికను తయారుచేసి 80 మందివిద్యార్థులకు ట్రయినింగు మాతృభాషలో యిచ్చి పరీక్షలు జరపడమైనది. స్వదేశీ వస్తు పరిశ్రమల ప్రదర్శనమును ఏర్పాటు చేసిరి. 1 గ్రామ ఆర్థికపరిస్థితి విచారణ ప్రశ్నావళి అరణాలు వెలగల 8 పేజీలుగల 2 వ్యవసాయకుని లెక్కల పుస్తకము అరణాలు వెలగల 15 పేజీలుగల తయారుచేసి వీటిని గురించి నేర్పినారు, యీ 2 బుక్కులు ఒక్కొక్కటి 2 అణాల చొప్పున కావలసినవారికి ఆస్కూలువారు యిచ్చెదరు వీటిని ప్రతి గ్రామ పంచాయితీ వారు తెప్పించుకొని వీటిని గురించి గ్రామస్థులకు బోధించెదరుగాక. యీ తరబీతుఅయిన విద్యార్థులను గ్రామ పునర్నిర్మాణమునందు శ్రద్ధవహించే పంచాయితీలవారుగాని తాలూకా బోర్డులవారుగాని వీరిని గ్రామపునర్నిర్మాణపు సూపరువైజర్లుగా నియమించి గ్రామాభివృద్ధికై సేవజేయుటకు తోడ్పడుదురుగాక!

పల్లెటూరి ప్రజల నివేదనము

అచ్చంపేట

(ఒక విలేఖరి)

అచ్చంపేట ప్రాథమిక పాఠశాలాభివృద్ధికై జరిగిన విద్యాసభ

మహబూబునగరం జిల్లా అమరాబాదు తాలూకాలో చేరిన, అచ్చంపేట గ్రామ పాఠశాలయందు అలీజనాబు మౌలానా మౌల్విసయ్యద్ మొహమ్మద్ జవ్వాదు సా|| బి. ఎ. బి. టి (యిన్సపెక్టరు) మొహతెమీమ్ సా|| గారి దౌరా సందర్భమున ఈ గ్రామ పాఠశాల మందిరమున అలీజనాబు మౌలానా మౌల్వికమాలొద్దీన్ సా|| బి.ఎ ఎల్ ఎల్.బి. మున్సిఫ్ (న్యాయాధిపతులు) అమరాబాదగారి యాధ్యక్షతచే జయప్రదముగా జరిగెను. పాఠశాల మందిరము చిత్రపటములచే నలంకృతమై మిరుమిట్లు గొల్పుచుండెను. పాఠశాలయందలి (ఫర్నీచరు) కూర్చుండు బల్లలు కుర్చీలుకాక న్యాయస్థానమందలి బల్లలు మొదలగు పరికరములుకూడ తేబడినను సభ కరుదెంచినవారు లెక్కకు మిక్కిలిగాయున్నందున చాలమంది సభ ముగియువరకు నిలచి ఏక మనస్కులై ఉపన్యాసములు వినుచుండిరి పాఠశాల బాలురు కలసి సభకేతెంచినవారి సంఖ్య (౩౦౦) మించియుండెను.

ప్రారంభమున మ. రా. రా. బీ. రామచంద్రారెడ్డి హెడ్మాస్టరు అచ్చంపేటగారు ఈ సభకు అలీజనాబు మౌల్వి కమాలొద్దీన్ సా|| బి. ఎ. ఎల్ ఎల్. బి. అమరాబాద న్యాయాధిపతులు తగియుందురని తెల్పుచు వారి నధ్యక్షపీఠ మలంకరించ ప్రార్థించిరి. జనాబు సయ్యదు యిమామొద్దీన్ సా|| న్యాయవాదిగారు రెడ్డిగారి నభినందించుచు తప్పక ఈసభకు సదరు న్యాయాధిపతులు అగ్రాసనాధిపత్యము వహించవలయునని బలపరిచిరి. ఘనతవహించిన శ్రీ నైజాం ప్రభువుగారి రూపపటము పుష్పమాలలచే నలంకరించి తదనంతరం కరతాళధ్వనులచే అధ్యక్షులను పుష్ప మాలాలంకృతులుగా నొనర్చి వారి నాధ్యక్షస్థాన మలంకరింప జేసిన తరువాత సర్దారలి అబ్దుల్ మజీదుఖాన్ కిష్టయ్యయను బాలురు దైవరాజ ప్రార్థనాగీతముల నతి మృదుమధుర స్వరమునబాడి అందరి మనంబుల రంజింపజేసిరి.

విద్యవలన లాభములనుగూర్చి మౌల్విషేకు అహమదు సా|| అసిస్టెంటుస్కూలుమాస్టరు అచ్చంపేటగారు ఉర్దూ భాషయందు నిపుణతగా నుపన్యసించి జనులను విద్యాభివృద్ధికై ముందంజవేయునట్లు ప్రార్థించిరి. జనాబు మౌల్వి యిమామొద్దీన్ సా|| న్యాయవాదులును విద్యావిషయమై సరళ మృదుమధుర వచనంబులచే గంభీరోపన్యాసము నిచ్చిరి. తదనంతరము ఈ గ్రామ పాఠశాల స్థాపించినది మొదలుకొని నేటివరకు ఎట్లు క్షీణాభివృద్ధుల గాంచిన ముఖ్య విషయములు మ. రా. శ్రీ. బీ, రామచంద్రారెడ్డి హెడ్మాస్టరు స్కూలు అచ్చంపేటగారు వినిపించిరి. తదనంతరం మహబూబునగరం జిల్లా విద్యాశాఖ యిన్సపెక్టర్ గారగు జనాబు సయ్యదు మొహమ్మద్ జవ్వాదు సాబు బి. ఎ. ఎల్. టి. గారు ఉపన్యసించుచు పాఠశాలల యందు (పోర్ ఫండ్) బీదబాలుర సహాయ్యనిధిని స్థాపించవలసిన ఆవశ్యములు దానివలన లాభములనుగూర్చి ఉపన్యసించిరి.

మ. రా. రా. శ్రీ జి. బుచ్చాచారిగారు న్యాయవాదులు బీదబాలుర సహాయ్యనిధిని గూర్చి విపులముగ నుపన్యాసము ఉర్దూ భాషయందొసంగి గ్రామస్థుల మనంబులందు ఈ నిధినేర్పాటు చేయు నభిలాష కలుగునట్లు చేసిరి. ప్రేక్షకులంను ౩/౪ భాగము హిందువులుండుటచేత పీ. నరహరి అసిస్టెంటు స్కూల్ మాస్టరు అచ్చంపేటగారు బీదబాలుర సహాయ్యనిధిని గూర్చి మృదుమధుర వచనములతో తెనుగునందు ఉపన్యసించి ఈనిధియావశ్యకము నుగ్గడించి యిదివరకు భాగ్యనగరముకు లగా నిట్టినిధిని స్థాపించి ఫలమనుభవించు పలువురులగొన్ని బేర్కొని ఈగ్రామ వాస్తవ్యులు తప్పక సహాయముచేయ [illegible] ప్రార్థించిరి.

అధ్యక్ష మహాశయులు [illegible] ఉపన్యాస [illegible] బీదబాలుర సాయనిధినిగూర్చి ప్రశంసించి పైవారల నుపన్యాసములను బలపరచిన వెనుక మౌల్విషేకు [illegible] అసిస్టెంటు స్కూల్ టీచర్ అచ్చంపేటగారు [illegible] వహించిన, హెచ్. ఈ. హెచ్. శ్రీ నైజాం [illegible] ప్రభువరేణ్యులకును వారి దారసుతబంధు మిత్రాదుల కపరిమిత ఆయురారోగ్యము లొసంగి రక్షించజగదీశ్వరుని ప్రార్థించిరి. ప్రేక్షకులందరు తథాస్తు అని కరతాళధ్వను లొనర్చిరి. తదనంతరము ఈ గ్రామ వర్తకులును తదితరులును చేరి (౯౩) రూపాయల వాగ్దానము బీదబాలురసహాయ్యనిధికి యొసంగిరి. పిమ్మట సభకేతెంచిన వారికి తాంబూల పుష్పాదికములచే బహూకరింపబడిన తరువాత సభ జయప్రదముగా (౧౧) గంటలు రాత్రి వరకు సమాప్తమును జెందెను. బీదబాలుర నిధికి వాగ్దానమొసగిన వారి నామము లీక్రింద పొందుపరచ నైనది.

(౧) మ.రా.శ్రీ జి. బుచ్చాచారిగారు న్యాయవాదులు రు, ౧౦
(౨) ,, పెద్ది రుపతయ్యగారు వర్తకులు ,, ౧౦
(౩) ,, బూశి పర్వతాలుగారు దేశాభిమానులు,. ౧౦
(౪) ,, మిర్యాల నారాయణగారు వర్తకులు ,, ౧౦
(౫) ,, వెంకట రామయ్యగారు వర్తకులు పొల్కంపల్లి ,, ౧౦
(౬) ,, పోకలశేఖరయ్యగారు దే|| అ|| ,, ౧౦
(౭) ,, పోకల రామలింగయ్యగారు దే|| అ|| ,, ౧౦
(౮) మౌల్వి మిర్జా యిబ్రాహింబేగ్ సా|| న్యాయ|| ,, ౧౦
(౯) మ. రా. గుముడవెల్లి బాలయ్యగారు వర్తకులు ,, ౫
(౧౦ ,, గోపకొండు బాల్ లింగయ్యగారు దే||అ||,, ౫
(౧౧) ,, అప్పర్తి రంగారెడ్డిగారు దే|| అ|| ,, ౫
(౧౨)మౌల్వి యిమామొద్దీన్ సా న్యాయవాదులు ,, ౨

మొత్తము రు. ౯౩

ఉదయ్యంకోట

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

ఎండలవేడిమి తగ్గినది. మృగశిరా ప్రవేశము నుండియును కొలదిగనో గొప్పగనో వర్షించుచునే యున్నది. తృణజాతులు తలలు చూపుచున్నవి. రైతులు మొక్కజొన్న మున్నగు పునాసపైరులను వేసుకొనుటకు చేలనున్ని సిద్ధపరచుకొనుచున్నారు.

రాళ్లుపడుట

ఇటీవల యెవరోకొందరు దుండగులు రాత్రులందు కొందరి యిండ్లకు రాళ్లువేయుట మొదలిడిరి. ఈరాళ్లను దొంగలువేయుచున్నారని కొందరు తలంపసాగిరి. దయ్యములు వేయుచున్నవని కొందరు వాదింపసాగిరి ఈరీతి నాలుగైదు రోజుల వరకు రాళ్లుపడెను గాని అనంతరమేమియు లేదు.

చిన్న దొంగతనము

మా గ్రామ పటువారీగారగు మ|| పలివెల లింగయ్యగారి జొన్నల కొట్టు తాళము తీసి యెవరో జొన్నలను అపహరింప దలంచిరి. అంతలో వర్షము కురియ మొదలిడి నందున కొట్టువద్దగర పడుకున్న కావలివారలు మేలుకొనుటచే జొన్నలను తీసుకొనిపెట్టుటకు వీలుగాక గంపలను అక్కడనే వదలి పారిపోయిరి. కావలివారలు లేచిచూడగా కొట్టుతలుపులు తెరచియున్నవి. ఒకగంప జొన్నలతోడను రెండుగంపలు కాళీగాను వున్నవి. జొన్నలలోని పైనకొన్ని పదచిహ్నములుగూడ వున్నవి. తెల్లవారగానే యీ విషయమై పోలీసు అమీన్ సా|| గారికి దరఖాస్తు యివ్వబడినది. గంపలు దొరకుటచే దొంగలు త్వరలో పట్టుబడుదురని తలంపబడు చున్నది.

టీకాలు

మాల్యంచ సంస్థానము లోకల్ ఫండు శాఖవారి చేనియమింపబడిన వేక్సినేటరు శ్రీయుత బెల్లంకొండ కృష్ణమూర్తిగారు మా గ్రామమునకు వచ్చి సుమారు యాభైమందికి మశూచికపు టీకాలు చేసినారు.

గోదావరి పుష్కరిణి

జూన్ ౨౭ వ తేదీన గోదావరికి కొంచెము వరదతగ్గెను. తెల్లవారేవరకు గోదావరి పుష్కలముగ ప్రవహించుచుండెను. ఈ సంవత్సరము గోదావరి పుష్కరము లగుటచే గౌతమీతీర వాసులందరకును గొప్ప సుదినములుంపావన గౌతమీ సలిలావగాహనమున విగత కల్మషులగుట కింతకంటె తగిన సమయ మింకెపుడు లభించును. గనుక హిందూ సంఘమంతయు నత్యంత సంతోషాంత రంగముతో వేచియున్నది.

—o—

బొంబాయిలోని తీవ్ర పరిస్థితులు

హిందూ ముస్లిముల గలాటాలు పోలీసువారి కాల్పులు

గత ౨౯ వ తేదిని బొంబాయిలో ఉత్తరభాగమందు గోల్పీఠమునకు సమీపముగా హిందూ ముస్లిముల గలాటా లేకత్తుచున్నవని వినినంతనె పోలీసువారు లారీలలో బయలుదేరి యచ్చటికి వెళ్లిరి. లారీని చూచినంతనే ముస్లిములు చెలరేగి రాళ్లు రువ్వసాగిరి. పోలీసువారంతట మూడవని యెన్నిమారులు హెచ్చరించినను మానరయిరి. వేఱుమార్గములేక పోలీసువారు ముస్లిము గుంపుపై రెండుమారులు కాల్చిరి. తత్ఫలముగ నొక్క వ్యక్తి మాత్రము గాయపడెననియు సంక్షోభము గోల్పీఠమునకు ప్రక్కవీథుల ప్రాకి వాతావరణమును అతితీవ్ర మొనరించెననియు దుకాణములన్నియు మూతపడెననియు తెలియుచున్నది.

గలాటా వివరములు

౨౭ వ తేది రాత్రియే రెండుకక్షల యార్భాటము విజృంభణము ప్రకోపమునుబట్టి చూడ సంక్షోభ మనివార్యమయ్యెడిది. భగవత్సంకల్పముగ పోలీసుదళ మరుదెంచి గుంపులను పలాయన మొనరించిరి. కాని అయ్యది అంతటితో సమసినది కాదు. మరుదినము ప్రాతఃకాలమందుననే హిందు ముస్లిము గుంపులు దేఱ్పడి ఒకరిపైనొకరు రాళ్లు రువ్వుకొనసాగిరి. సూర్యకిరణ ప్రసరణ మధికమయినకొలది రాళ్లవర్షమధిక మగుచుండెను. మధ్యాహ్నము రెండు గంటలకు గలాటా ముదిరెను. పైనచెప్పబడినట్లు పోలీసువారి రాకయు కాల్పులు జరిగినవి. వాతావరణ మంతట సానుకూలమునకు వచ్చెనని తలచిరేకాని రాళ్లతుంపరలు సంపూర్ణముగ నాగినపిదప కత్తులతో పొడుచుకొనిరి. రాళ్లు రువ్వుటచే గాయపడినవారయిననేమి కత్తిపోటులచే గాయపడినవారయిననేమి మొత్తముమీద యిరువురు మహమ్మదీయులు పదిముగ్గురు హిందువులు ఆసుపత్రికి పంపబడిరి.

తుపాకి దెబ్బలగిలిన మహమ్మదీయునిగూడ ఆసుపత్రికి పంపిరి ఇతడవన కొంపదెకమునంను కలవరపడగలేదు. దుకాణములు మూసిరి. వీథులు నాడుబడినవి. పోలీసు దళము సాయుధులై ఆ ప్రదేశమునందు కవాతు జేయుచున్నారు. అచ్చోట ట్రాం రాకపోకలను నిలిపివేసిరి.

౨౯ వ తేది వేకువజామున ౪ గంటలకు బయ్యాఖాలి గొల్లవాండ్రు నిద్దరని మహమ్మద్ అలీరోడ్డుమీద పోవుచుండగా వారిని పొడిచిరి. దానిమీదట అల్లరులు తీవ్రరూపము దాల్చ నారంభించినవి. బెండీబజారు చుట్టు ప్రక్క యెక్కడజూచినను గలాటాలు ప్రబలినవి. పోలీసులువచ్చి లాఠీలను ప్రయోగించియు తుపాకుల గాల్చియు గుంపులను చెదరగొట్టిరి. గోల్పీఠ ప్రాంతమున గల దుకాణముల నన్నిటిని మూతవేసిరి. మధ్యాహ్నము రెండు గంటలకు మరియొకచోట హిందూ ముసల్మానులు కొట్టుకొనుచుండ డ్యూటీయందున్న పోలీసు ఉద్యోగి తన రివాల్వరులో మూడుగుండ్లు కాల్చెను జనులంతట పలాయను లైరి. యెవ్వరును గాయ పడలేదు, మూడవసారిగా మరల హిందూ ముస్లిము గుంపులుచేరి రాళ్లు రువ్వుకొనసాగిరి. పోలీసువారు ౫ వరుసలు తుపాకులు కాల్చిరి. తత్ఫలముగ ముగ్గురు గాయపడిరి. ఈవిధముగ నాటిసాయంత్రము ౫-౩౦ గంటలవరకు జరుగుచుండిన అల్లరులలో ఒకడు మరణించెను. ౨౪ మంది గాయపడిరి. వీరిలో రివాల్వరుచే గాయపడిన వారు నల్గురనిన్ని కత్తిపోటుచే గాయపడినవారు ఆరుగురనిన్ని తెలియుచున్నది. మరల నాగ్రు బ్రూకులోటలవద్ద హిందువులు, ముసల్మానుపై రాళ్లురువ్విరి. వారిని నానాభీభత్సజేసి పారద్రోలిరి. అప్పుడు పోలీసువారు వచ్చిహిందువులపై లాఠీల ప్రయోగించిరి. అందు మూలమున ప్రయోజన మేమియు గానరానందున, ౧౫ వరుసలు తుపాకులు కాల్చిరి, రా మంది గాయపడిరి. ఆయా ప్రాంతముల యెడ యెడను పడిన గుంపులు అచ్చటనే కొట్టుకొను చుండిరనియు, పోలీసు బలము అధిక మొనరించ బడెననియు, వినవచ్చెను. అటు పిమ్మట మరికొంత సేపటికి యీకలవరము మిల్లు ప్రాంతమునకు వ్యాపించినది, హిందూ కూలీలు ముసల్మానులపై బడి కొట్టిరి. వెంటనే పోలీసులు వచ్చి లాఠీలతో చెదరగొట్టిరి. మిల్లు ప్రాంతము ప్రశాంతముగనే వుండినట్లు వినుచున్నాము. మొత్తముమీద నాటి అర్ధరాత్రిలోపల యిద్దరు మరణించిరి. ౧౩౦ మంది గాయపడిరి. వీరిలో ౧౨ మందికి గుండు దెబ్బలును, ౭ రికి కత్తిపోటును కలవు. మరణించిన వారిలో నొకడు గుండుదెబ్బచేతనే ప్రాణములు గోల్పోయెను. పోలీసులు సాయుధులై మోటారు లారీలలో గస్తు తిరుగుచునే యుండిరనియు ౬౦ మంది అరెస్టు జేసిరనియు తెలియుచున్నది.

డాక్టరు అన్సారీగారి అనారోగ్యము

విడుదలైన వెంటనే యూరపు వెళ్లవలయుట

ఢిల్లీ, జూలై —

డాక్టరు అన్సారీగారికి జూలై నెల 2 తేది తో శిక్ష పూర్తియగును. వీరు జైలునకు వెళ్లినది మొదలు కటి ప్రదేశమునందలి నొప్పిచే బాధపడుచుండిరని రూఢిగా తెలియుచున్నది. ఎన్ని సాకర్యములొనగూర్చి ఎంతవైద్య సహాయము చొనర్చినను బాధ తగ్గలేదు. శరీరారోగ్యము క్రానరాను చెడిపోవుచున్నది. వీరు విడుదలయిన వెంటనే యూరపు వెళ్లెదర ని తెలియుచున్నది.

సౌత్ ఇండియా ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

[illegible] సంవత్సర నివేదిక

అమలులోనుండు ఇన్సూరెన్సులు	...	...	[illegible]
చెల్లింపవలసిన క్రొత్త ఇన్సూరెన్సులు	.	...	[illegible]
మొత్తము రాబడి	..	...	[illegible]
మొత్తము వ్యయము	...	.	[illegible]
పాలసీదార్లకు వచ్చిన లాభములు	...	...	[illegible]
ఈ ఇన్సూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు పేమెంట్లు లాభములు		...	[illegible]
లైఫ్ ఫండు, సంభావ్యత, రిజర్వు	..	...	[illegible]
మొత్తము అస్తులు (చెల్లించిన క్యాపిటల్ ప్రాతిపదికగా)	...	...	[illegible]
ఆస్తులు ([illegible] డిసెంబరు [illegible])		...	[illegible]
ఫండు	..	..	[illegible]

పాలసీదార్లకు లాభములు చెల్లించినవిగాని, నిర్ణయించినవిగాని. మొత్తము [illegible] లకు పై సంవత్సర మొత్తము రాబడిలో [illegible] కంటె హెచ్చని చెప్పవచ్చును. పై సంఖ్యలవలన, యీ నివేదిక చాలా బాగున్నది.

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంటులు కావలయును.

అన్ని వివరములకు:—

ఎ. కె. హసన్

[illegible] స్ట్రీటు సికింద్రాబాదు

స్వదేశీ స్టీమరు కంపెనీ

[illegible]

ది [illegible]

[illegible]

గోలకొండ, హైదరాబాదు

కొలంబియను ప్రెస్

[illegible] సిద్ధముగా నున్నది. [illegible] స్థితిలో నున్నది. [illegible]

మేనేజరు

గోలకొండ ప్రెస్

[illegible]

హైదరాబాదు

గోలకొండ పత్రిక

[illegible] హైదరాబాదు దక్కను.

సంవత్సరము చందా

[illegible]

ఆరు [illegible]

విడి పత్రిక [illegible]

REG. No. [illegible]

Reg. No. M. 2185

[illegible] Printed [illegible] ... Published [illegible] M. Ravi Krishna Reddy